# చురకలు

31వ వసంతంలోకి

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 08 అక్టోబర్ 2025 పేజీలు : 8


### విప్లవ వీరుడు కొమరం భీమ్‌కు

## మంత్రి అడ్లూరి ఘననివాళి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 7 :** జల్,జంగల్,జమీన్ నినాదంతో రాచరికపు దొరతనంపై పోరాడి ఆదివాసీ గోండుల వీరత్వాన్ని చాటిన విప్లవవీరుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, దివ్యాంగు ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ఘననివాళులు అర్పించారు.రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసిఆసిఫాబాద్ జిల్లాకెరిమేరి మండలం జోడేఘాట్ వద్ద భీమ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కొమరంభీమ్ త్యాగం ఆదివాసీ సమాజ ఆత్మ గౌరవానికి ప్రతీకని ,ఆయనచూపి న మార్గం ఈతరం యువతకు స్ఫూర్తి గా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,ప్రజలుపాల్గొన్నారు.

## ధర్మపురికి చాగంటి కోటేశ్వరరావు రావు

- పార్టీలకతీతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- ఆధ్యాత్మిక ప్రచారం నేడు అవసరం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 7 :** ఈనెల 11, 12వ తేదీల్లో ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు ధర్మపురి కి వస్తున్నారని, ధర్మపురి క్షేత్రంలో తన ప్రవచనాలను భక్తులకు వినిపిస్తారని పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలకు హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం చాగంటి కోటేశ్వరరావు ప్రవచించనున్న స్థలాన్ని స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించాడు. ధర్మపురి క్షేత్రానికి ప్రముఖ ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావును ఆహ్వానించాలని తన కుమారుడు హరీశ్వర్ కోరిక మేరకు ఆహ్వానించామని, తన కుమారుడు రూపొందిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి డాక్యుమెంటరీ ఫిలిం కోసం ప్రవచకులు చాగంటి కోటేశ్వరరావు ధర్మపురికి వస్తున్నారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ధర్మపురికి రావాలని స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఆహ్వానించమని వారి ఆరోగ్య సమస్యలు ఉన్న తమ కోరికతో వారు కుటుంబ సమేతంగా ధర్మపురికి వస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. ఆధ్యాత్మికత ఉన్న ధర్మపురి క్షేత్రంలో ధర్మపురి శేషప్ప రచించిన కావ్యాలు ప్రపంచానికి చాగంటి కోటేశ్వరరావు నోట వినాలని తన కుమారుడు హరీశ్వర్ సంకల్పించారని, వారి కోరికనే తండ్రిగా నెరవేరుస్తున్నానని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా తన కుమారుడు హరీశ్వర్ రూపొందించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి రిలీజ్ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మరియు జిల్లా

2లో

### ఐక్యరాజ్యసమితి సమావేశానికి

## బయలుదేరిన ఎంపీ గడ్డం వంశీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 7 :** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఐక్య రాజ్యసమితి సర్వసభ్య సమావేశాలకు హాజర య్యేందుకు మంగళవారం బయలుదేరారు. ప్రపంచ దేశాల ప్రతినిధులు పాల్గొనే ఈ సమావేశంలో భారతదేశం తరపున పాల్గొంటూ, దేశ అభివృద్ధి, సమానత్వం , సామాజిక న్యాయం వంటి ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటివరకు భారతదేశం తరపున చాలా తక్కువ మంది పార్లమెంట్ సభ్యులు మాత్రమే ఈ సమావేశాలకు హాజరయ్యారు. అలాంటి గౌరవప్రదమైన వేదికపై తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం పెద్దపల్లి ప్రజలకు గర్వకారణం. ఐక్యరాజ్యసమితి సమావేశాల సందర్భంగా వివిధ దేశాల ప్రతినిధులతో వంశీకృష్ణ పరస్పర చర్చలు జరపనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక సమానత్వం, విద్యా మరియు ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై భారత దృక్కోణాన్ని ఆయన ప్రస్తావించనున్నారు.

### డివిజన్ కమిటీ కార్యదర్శి

## రూబెన్ లొంగుబాటు

- నంబల్లా కేశవరావు అనుచరుడు
- 45 ఏళ్ల అజ్ఞాతం: సీనియర్ మావో నేత సౌత్ జోన్ కమిటీ సభ్యుడు
- 1981లో అడివిబాట, ఒకసారి అరెస్ట్
- జైల్ నుండి పరార్, వయోభారం కారణంగా లొంగుబాటు




**చురకలు చీఫ్ రిపోర్టర్ వరంగల్ :** నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి, సౌత్ బస్తర్, డివిజనల్ కమిటీ సభ్యుడు, దండా కారుణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చెందిన మంద రూబెన్ ఏకన్నన్న ఏమంగన్న ఏసురేష్(67) వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎదుట మంగళవారం లొంగిపోయాడు. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ

2లో

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు

## ఆటో కార్మికులకు 24 వేల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 93 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకం కాదు ఏసీ బస్సులలో కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలి
- మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 07 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు రెండు సంవత్సరాలుగా ఇవ్వవలసిన 24 వేల రూపాయలు ఇవ్వాలని లేకుంటే ఆటో కార్మికుల తరఫున బిఆర్ఎస్ పార్టీ ఆందోళన చేపడు తుందని మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ హెచ్చరించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని హాస్పిటల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసి కోలుకుంటున్నా ఆటో కార్మికుని పరామర్శించడానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీమంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడుతూ అప్పుల భారం పెరిగి అటో నడవక కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఇప్పటికీ 93 మంది ఆత్మహత్యలు

2లో

## కొత్తగట్టులో..మనోవేదనతో రైతు మృతి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 7 :** శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో కందుల రామ్ రెడ్డి (65) అనే రైతు మనోవేదనతో సోమవారం మృతి చెందాడు.రామ్ రెడ్డి అంత్యక్రియలు మంగళవారం కొత్తగట్టు గ్రామంలో జరిగాయి. ఇటీవల రాంరెడ్డి తన పొలంలో రెండు ఎకరాల వరి వేశాడు. కానీ ఇటీవల వరుసగా కురిసిన వర్షాలకు పంట దెబ్బతింది. దీంతో రైతు రాంరెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలోనే అతను మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనకు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. కుమారుడు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా హైదరాబాదులో పనిచేస్తున్నాడు. గ్రామస్తుల కుటుంబ సభ్యుల అశ్రు నయనాల మధ్య రామ్ రెడ్డి అంత్యక్రియలు జరిగాయి. ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. రామ్ రెడ్డికి గ్రామంలో మంచి వ్యక్తిగా పేరు ఉంది. రామ్ రెడ్డి మృతికి సీనియర్ పాత్రికేయుడు కోరెం సుధాకర్ రెడ్డి, గ్రామ నాయకులు కోరెం సంజీవరెడ్డి, కోరెం మల్లారెడ్డి, కోరెం కొండల్ రెడ్డి, కోరెం ఆదిరెడ్డి, కోరెం తిరుపతి రెడ్డి, మొకిరాల కిషన్ రావ్ తదితరులు సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులుగా తాటిపెల్లి శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, అక్టోబర్ 7 :** కమాన్ పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా రెండవ సారీ మండల కేంద్రానికి చెందిన తాటిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తడుపునూరి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని ఆదివరాహస్వామి క్షేత్రం ఆవరణలోని కల్యాణ మండపంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం కమాన్పూర్ మండల నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల నిర్వహణ కార్యక్రమానికి జిల్లా మాజీ అధ్యక్షులు కోలేటి రమేష్, జనరల్ సెక్రటరీ ఎల్లంకి లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణ కార్యక్రమంలో కమాన్ పూర్ మండలంలోని ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమీషనరేట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 7 :** రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీపీ అంబర్ కిషోర్ మాట్లాడుతూ....ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని సీపీ గారు అన్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీతి, ధర్మం, కర్తవ్యబోధలను మనకు బోధించిన అమృత గ్రంథం. ఆయన బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, సమానత్వం స్థాపనకు ప్రేరణగా నిలుస్తాయి. మానవత్వం, సత్యం, ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీ గారు అన్నారు. ఈకార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏ ఓ శ్రీనివాస్ ఆర్ఐలు దామోదర్,శ్రీనివాస్,మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్ కుమార్, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.



# డివిజన్ కమిటీ కార్యదర్శి రూబెన్ లొంగుబాటు



**మొదటి పేజీ తరువాయి...**
హన్మకొండ జిల్లా, హసన్ పర్తి మండలం, వంగపాడు గ్రామానికి చెందిన మంద రూబెన్,ఏకన్నన్న ఏమంగన్న ఏసురేష్ 1979 సంవత్సరంలో కాజీపేటలోని ఆర్.ఈ.సిలో హాస్టల్ మెస్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో రాడికల్స్ యూనియన్స్ నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీమాజీ ప్రధాన కార్యదర్శి ఒక్కప్పటి ఆర్.ఈ.సి పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపు నందుకొని మావోయిస్టు పార్టీ లో చేరి అజ్ఞతంలోని వెళ్ళిపోయాడు. 1981 సంవత్సరం నుండి 1986 వరకు నేషనల్ పార్క్ దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వం దళ సభ్యుడుగా కుంట, బస్టర్ ప్రాంతాల్లో పనిచేసాడు.1987లో మావోయిస్టు పార్టీ నాయకత్వం రూబెన్ ను ఏరియా కమిటీ సభ్యుడిగా అప్పగించడం జరిగింది. 1991లో అనారోగ్యం కారణంగా చికిత్స కోసం కొత్తగుడెంకు వెళుతున్న సమయంలో చత్తీస్గఢ్ పోలీసులు అరెస్ట్ చేసి జగదల్పూర్ జైలు తరలించగా ఒక సంవత్సరం అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలసి జైలు నుండి తప్పించుకున్నాడు. 1992 లో జైలు తప్పించుకున్న రూబెన్ తిరిగి మావోయిస్టు పార్టీలో కలిసి ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబుజ్ మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేసాడు. ఇదే సంవత్సరంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్ ఏరామన్న గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా, గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమేతో రూబెన్‌కు వివాహం జరిపించారు. 2005 సంవత్సరం డివిజన్ కమిటీ సభ్యుడి పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా పార్టీ ఆదేశాలతో రూబెన్ గుండ్రాయి గ్రామంలోనే భార్య, పిల్లలతో నివాసం వుంటూ, కోళ్లు, గొర్రెలు ఫారాలు నిర్వహిస్తూనే స్థానిక గ్రామ కమిటీలతో కలసి చురుకుగా పని చేసే వాడు. ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు దళ సభ్యులకు షెల్టర్, భోజన వసతులను కల్పిస్తూనే పోలీసుల కదలికలను గమనిస్తూ మావోయిస్టులకు సమాచారం అందిస్తూ మావోయిస్టుల కోసం పని చేసేవాడు. అనారోగ్యం బాధపడుతున్న రూబెన్, ఉద్యమంలో పాల్గోనడంలో శరీరం సహకరించకపోవడం ముఖ్యంగా మావోయిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లిపోవడం, ప్రజలకు మావోయిస్టులపై వ్యతిరేకత రావడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పునరావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యుల తో జీవించాలని,నిర్ణయించుకొని పోలీ సుల ఎదుట రూబెన్ లొంగి పోవడం జరిగిందని సీపీ తెలియజేశారు.

**రూబెన్ పాల్పడిన నేరాల వివరాలు**

–కుంట దళ సభ్యుడిగా పనిచేసే సమయంలో పెద్ద కెడు వాల్, పండోడు, పిడిమాల్, బండారిపాడు గ్రామాలకు చెందిన గ్రామస్తులను దళ సభ్యులతో కలసి హత్యలు చేయడంతో పాటు ఎలమకొందా గ్రామ సర్పంచ్ ను హత్య చేసిన సంఘటనల్లో నిందితుడు.

–1988లో గొల్లపల్లి–మారాయి గూడ మార్గం లో పోలీసుల కాన్వాయి పై మావోయిస్టుల కలసి 20 మంది సి.ఆర్.పై.ఎఫ్ పోలీసులను దారుణంగా హత్య చేసి వారి ఆయుధాలను పట్టుకొని పోయిన సంఘటనలో నిందితుడు.

–1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడు గోపన్నతో కలసి తుర్లపాడు పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన ఘటన లో రూబెన్ నిందితుడు.

రూబెన్ పై 8లక్షల రూపాయల రివార్డ్ వుందని పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు

# ఆటో కార్మికులకు 24 వేల ఎక్స్ గ్రేసియా ఇవ్వాలి



**మొదటి పేజీ తరువాయి...**
చేసుకున్నారని అసెంబ్లీ లో వివరాలు ఇచ్చి వారి కుటుం బాలకు 10లక్షల చొప్పున ఏక్స్ గ్రిసియా ఇవ్వాలని డిమాండ్ చేసిన ఇప్పటికి ఒక పైసా ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దున్నపోతు మీద వర్షం పడినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం వివరిస్తుందన్నారు. ఆంధ్రలో అధి కారం లో ఉన్న తెలుగుదేశం చంద్రబాబు ప్రభుత్వం ఆటో కార్మికులకు సంవత్సరానికి 15 000 చొప్పున ఆరు లక్షల మంది ఆటో కార్మికులకు ఎక్స్రేషియా ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.రెక్కాడుతే గాని డొక్కడిని కుటుంబాలు అటోకార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.మహిళలకు ఫ్రీ బస్సులు వద్దని అనడం లేదని ఇంకా రాష్ట్రంలో ఫ్రీ బస్సులను పెంచాలని ఏసీ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని తాము అంటున్నామన్నారు.కాకులను కొట్టి గద్దలకు పెట్టడం మంచిది కాదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చిన 22 నెలల్లో రెండు లక్షల 30000 కోట్ల రూపాయలు అప్పు చేసిందని ఇల్లు కట్టిందా,ప్రాజెక్టులు కట్టిందా,రోడ్లు వేసిందా ఆ డబ్బులు ఎక్కడికిపోయినాయని ఆయన ప్రశ్నించారు.మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను రెండు సంవత్సరాలలో మళ్ళీ అధికారంలోకి తెద్దామన్నారు.కేటీఆర్‌ను కలుసు కోవడానికి వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట మండలాలకు చెందిన ఆటో కార్మికులు తరలివచ్చారు.అక్కడ జిల్లా సహకార సంఘాల అధ్యక్షులు కొండూరు రవీందర్ రావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య,అందె సుభాష్ తదితరులు ఉన్నారు.

# ధర్మపురికి చాగంటి కోటేశ్వరరావు రావు



**మొదటి పేజీ తరువాయి...**
నలుమూలల నుంచి భక్తులు మరియు అన్ని వర్గాల ప్రజలు హాజరై సదవకాశాన్ని వినియోగించుకొని ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంఘం బట్ల దినేష్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరి శెట్టి రాజేష్ , నాయకులు కస్తూరి శ్రీనివాస్ సిపతి సత్యనారాయణ, సింహరాజు ప్రసాద్, రామ్ దేని మొగిలి స్తంభంకాడి గణేష్, రాపర్తి సాయి ఒజ్జల లక్ష్మణ్, ఆశెట్టి శ్రీనివాస్, సుమక్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరిపై అనుచిత వ్యాఖ్యలు సహించేదిలేదు

## -మంత్రి పొన్నం క్షమాపణ చెప్పాల్సిందే

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 07 :** రాష్ట్ర సాంఘీక, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పై సహచర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని ఓ సమావేశంలో అనుచిత వాఖ్య లు చేయడాన్ని ధర్మపురి నియో జక వర్గం వెల్గటూర్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తీవ్రంగా ఖండించారు.




పార్టీ మండల అధ్యక్షులు టి, శైలెంద ర్ రెడ్డి మాట్లాడుతూ దీనికి బాద్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్ బేషరతుగా అడ్లూరికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మైనారిటీ సంక్షేమానికి సంబంధించిన సమావేశానికి మంత్రి అడ్లూరి హాజరు కావలి సి ఉండగా సమయానికంటే ముందుగా వెళ్లిన మంత్రులు పొన్నం,వివేక్ లు నిర్నీత సమయం దాటకున్నప్పటికీ సంబంధిత శాఖ మంత్రి అడ్లూరి రాకకోసం వేచిచూడాల్సిందిపోయి మంత్రి పొన్నం అతనిపై అనుచితవాఖ్యలు చేయడం విచారకరమన్నారు.దళితుడనే ఉద్దేశంతో మంత్రి అడ్లూరిని కించపరుస్తూ సహచర మంత్రి మాట్లాడడం సహించరానిదని, వెంటనే మంత్రి పొన్నం క్షమాప ణ చెప్పాలని లేకుంటే ఊరుకు నేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకు లు మేరుగు మురళి గౌడ్, గంద్ర శ్రీకాంత్ రావు,మంజుల,ఉదయ్ నరేష్ గౌడ్,సందీప్ రెడ్డి,ప్రవీణ్ వెంకటేష్, ఎస్సీ సామాజిక వర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడ్ కూసే... పోటీచేస్తే చంపుతామంటూ వార్నింగ్...

## -రాజకీయ రిజర్వేషన్ చిచ్చు

**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 7 :** స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కూసిందో లేదో అప్పుడే పోటీ చేస్తే చంపుడంటూ వార్నింగ్‌తో ఎస్సీ వర్గాల్లో రాజకీయ రిజర్వేషన్ చిచ్చు పెట్టిన సంఘటన మల్లాపూర్ మండలంలో చర్చనీయాంశం మారింది.జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామ సర్పంచ్ పోటీకి ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన రిజర్వేషన్ లో ఎస్సీ రిజర్వ్ రావడంతో ఎస్సీ వర్గానికి చెందిన ఐదుగురు భరీలో ఉండేందుకు ఆసక్తిలో ఉన్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో సర్పంచ్




పదవిపై ఆసక్తి ఉన్న ఓ వ్యక్తి తన



వ్యవసాయ క్షేత్రంలోకి వ్యవసాయ పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై వెళ్లి పనులు చేసుకుంటుండగా ఆ వ్యక్తి ఎన్నికల భరిలో ఉంటే తాము పరాజయం పొందుతామని గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనంను ధ్వంసం చేశారు.ఎన్నికల్లో పోటీ చేస్తే ఇప్పుడు బండి తరువాత నువ్వే నువ్వు నిలబడురా అంటూ వార్నింగ్ ఇచ్చిన కాగితం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంది. ఏది ఏమైనా మల్లాపూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రభుత్వం విడుదల చేసిన రిజర్వేషన్లు కొన్ని వర్గాల్లో చిచ్చుపెట్టినట్లయింది. కాగా మంగళవారం బాధితుడు తనకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీస్ స్టేషన్ పిర్యాదు లో చేశారు.

# మంత్రి పొన్నం వ్యాఖ్యలు దురదృష్టకరం

## -మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 7 :** రాష్ట్ర సంక్షేను శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కించపర్చే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో అభిప్రాయాలు వెల్లడించేటప్పుడు ఎవరైనా బాధ్యతయుతంగా వ్యవహరించాలన్నారు. పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను కించపర్చే విధంగా సంభాషించడం దురదృష్టకరమన్నారు. మంత్రి పొన్నం తాను చేసి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడం హుందాతనాన్ని తెలియజేస్తుందని, సమాజంలో దళితులకు అగౌరవం, ఆభద్రత రానివ్వదన్నారు. మంత్రి పొన్నం తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటే గౌరవంగా ఉంటుందన్నారు. బాధ్యతయుత పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా, బాధ్యతతో భావాలను వ్యక్తం చేయాలన్నారు.

# రాష్ట్ర డిజిసిని కలిసిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 7 :** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డిని మంగళవారం హైద్రాబాద్లో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపి శివధర్ రెడ్డికి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

### చీఫ్ జస్టిస్ గవాయ్‌పై

# దాడి యత్నం హేయమైన చర్య




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 7 :** చీఫ్ జస్టిస్ బిఆర్. గవాయ్ పై ఓ న్యాయవాది దాడికి యత్నించడం హేయమైన చర్య అని జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు, ఐఎల్పఏ జిల్లా అధ్యక్షుడు మగ్గిడి నర్సయ్యలు పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్న్ పై ఓ న్యాయవాది దాడికి యత్నాన్ని నిరసిస్తూ మంగళవారం జగిత్యాల జిల్లా కోర్టులో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థానమైన భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై ఓ న్యాయవాది వాడికి యత్నించడం హేయమైన చర్య అని, దాడికి యత్నించిన న్యాయవాదిపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కుంచాల రామకృష్ణ, గుగ్గిళ్ల రాజేందర్,లక్ష్మణ్,భీమయ్య, కరుణాకర్,లక్ష్మణ్,అక్బర్,లక్ష్మారెడ్డి, మహేష్,ప్రదీప్ కుమార్,రాజన్న, సలీం, ఉమా మహేష్,సురేష్ కుమార్, నర్సయ్య,సంతోష్ కుమార్,దిలీస్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



# వెల్గటూర్‌లో కిరాణం షాప్‌లో చోరీ





**చురకలు, విలేఖరి,వెల్గటూర్,అక్టోబర్ 7 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న బాలాజీ కిరాణం లో సోమవారం రాత్రి గుర్తుతెలి యని దుండగులు చొరబడి కౌంటర్ లోని దాదాపు 15 వేల నగదు దోచుకెళ్లారు. రాత్రి 1.40 కి ఈ చోరీ జరిగినట్లు సి సి కెమెరా పుటేజీ ద్వారా తెలుస్తుంది.షాప్ సంధిలోనుంచి వెనుకకు వెళ్లి డోర్ తాళాలు బద్దలు కొట్టి నేరుగా లోపలున్న కౌంటర్ వద్ద కు వెళ్లి నగదు తీసుకొని పారిపోయినట్లు తెలుస్తుంది.ఒకవ్యక్తి లోపలికి చొరబడగా ఇద్దరు వ్యక్తులు బయట ఉన్నట్లు సీసీ పుటేజీ ల ద్వారా తెలుస్తుంది. చోరికి పాల్పడినవారు యువకులుగా. అనుమానిస్తున్నారు.రోజులాగే రాత్రి 8 గంటలకు షాప్ మూసి వేసి , మంగళవారం ఉదయం షాప్ తెరవడానికి రావడంతో దోపిడీ జరిగినట్లు గుర్తించిన షాప్ యజమాని రేణికుంట, ప్రసాద్ వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి వెళ్లి సీసీ పుటేజి లను పరిశీలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సైఉమాసాగర్ తెలిపారు మెయిన్ రోడ్డు ప్రక్కనే చోరీజరగ డంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 7 :** ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు మండల పరిషత్ కార్యాలయంలో విడివిగా కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో చిరంజీవి అన్నారు. మంగళవారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ఎన్నికల పనులను పరిశీలించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సుష్మ,పిఆర్ ఏ ఈ ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చురకలు విలేకరి, వెల్లటూర్,అక్టోబర్ 7 :** వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన బోగ మల్లయ్య(42) అనే వ్యక్తి అక్టోబర్ 2న గ్రామంలో రోడ్డు దాటుతున్న క్రమంలో ధర్మరావుపేట గ్రామానికి చెందిన కొప్పు సాయి కుమార్ అనే వ్యక్తి తన వాహనాన్ని అజాగ్రత్త, అతివేగంతో నడుపుతూ నుల్లయ్యను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో మల్లయ్యకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. మల్లయ్య చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపడుతున్నట్లు వెల్లటూర్ ఎస్ఐ ఉమాసాగర్ తెలిపారు.

# మంత్రి పొన్నం క్షమాపణ చెప్పాలి

## -ధర్మపురి కాంగ్రెస్ నాయకుల డిమాండ్



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 7 :** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కించ పరిచే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. పొన్నం ప్రభాకర్ వెంటనే మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్ లు మాట్లాడుతూ హైదారాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటని, వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్లూరికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని, దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానన్నారు. 2009 నుండి ఇప్పటివరకు పార్టీకి విధేయుడిగా ఉన్న మంచి వ్యక్తి లక్ష్మణ్ కుమార్ అని అన్నారు. గత పదిహేనేళ్లుగా ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండడం అనేది.ఆయనను చూసి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులందరు నేర్చుకున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ నాయకుడిగా పొన్నం ప్రభాకర్ ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి పలుమార్లు వచ్చిన సమయంలో దగ్గరుండి దర్శనం కల్పించారని గుర్తుకు చేశారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి మీడియా సాక్షిగా లక్ష్మణ్ కుమార్కు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత సామాజిక వర్గానికి చెందిన మరో మంత్రి గడ్డం వివేక్ ఈ ఘటనపై స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు సిపతి సత్యనారాయణ, సింహారాజు ప్రసాద్, స్తంబం కాడి గణేష్, రాపర్తి సాయి, ఒజ్జుల లక్ష్మణ్,సుముక్, అసెట్టి శ్రీనివాస్, బొల్లారుపు పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం బేషరతుగా క్షమాపణ చెప్పాలి



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 7 :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సహచర రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ సకాలంలో హాజరు కాని సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ పై అనుచితంగా అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోనగిరి మల్లారెడ్డిలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం కోరుట్ల జేఏసీ కార్యాలయంలో పేల భాస్కర్ మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు పొన్నం స్థాయికి తగవని అంచె లంచెలుగా ఎదిగిన తమరే దళితులను కించపరిచేలా మాట్లాడడం బడుగు బలహీన వర్గాల ఐక్యతకు విఘాతం అని అనుచిత మాటాలను వాసను తీసుకొని బేషరతుగా అడ్లూరికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్న పక్కనే ఉన్న మరో దళిత మంత్రి గడ్డం వివేక్ పట్టించుకోకుండా వ్యవరించడం సమంజసం కాదన్నారు.సహచర మంత్రి లక్ష్మణ్ కుమార్పై అనుచిత వ్యాఖ్యలు చేయడం పొన్నం విజ్ఞతకే వదిలేస్తున్నమని అన్నారు.ఇలాంటి చర్యల వల్ల రానున్న స్థానిక ఎన్నికలలో ప్రభావం పడుతుందని కాంగ్రెస్ పెద్దలు గమనించాలని పేట భాస్కర్ సూచించారు.ఈ సమావేశంలో నాయకులు శనిగారపు రాజేష్, రాజయ్య, సాజిద్ ఉన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దగ్ధం



**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 7 :** ఇటీవల హైదరాబాద్ లో ఒక సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసినవ్యాఖ్యలకు నిరసిస్తూ ధర్మపురి మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలకు పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణ చెప్పాలని లేకుంటే దళిత వర్గాల ఆగ్రహానికి గురవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగుడె రమేష్, చిలుముల లక్ష్మణ్,బొల్లారుపు పోచయ్య,రాయిల్లా రవి,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, అక్టోబర్ 7 :** మెట్ పల్లి పట్టణంలోని పలు వార్డుల్లో మంగళవారం జరిగిన పారిశుద్ధ్య పనులను మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మురికి కాలువల్లో నీరు నిలిచి పోకుండా జెసిబిల ద్వారా శుభ్రం చేయించడం జరుగుతుందన్నారు. వార్డుల్లోని మేయిన్ డ్రైనేజిల్లో వర్షపు నీరు ఆగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారు




**చురకలు విలేకరి,రాయికల్,అక్టోబర్ 7 :** విద్యతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని వివేకవర్ధిని పాఠశాల కరస్పాండెంట్ కైరం సత్యం అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని ఇటీవల విడుదలైన ఉద్యోగ ఫలితాల్లో వివేకవర్ధిని పూర్వ విద్యార్థులైన ఆర్మూరి శివకుమార్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్ గా, అనుపురం శ్రీకర్ జగిత్యాల టౌన్ ప్లానింగ్ అధికారిగా ఎంపిక కాగా పాఠశాల యాజమాన్యం విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం ఎంచుకున్న లక్ష్యాన్ని పాఠశాల స్థాయిలోనే నిర్ణయించుకొని క్రమశిక్షణ,పట్టుదలతో, నిబద్ధతతో చదివితే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు సందేశాన్ని అందించారు.తమ పూర్వ విద్యార్థులు గురువులకు మించిన శిష్యులైనందుకు ఆనందాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూమేశ్వర్, ఉపేందర్,కుందారపు శ్రీనివాస్,మోర విజయ్,వెంకటేశ్వర రావు, ప్రైమరీ,హై స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం దిష్టిబొమ్మ దగ్ధం



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 7 :** రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నానని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు దూమల గంగారాం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో తహసీల్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.నాయకులు మాట్లాడుతూ ఓ వివేకరుల సమావేశం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను కించపర్చే విధంగా మాట్లాడటం సరికాదని, 24 గంటలు అయినా ఇప్పటికైనా ఆయన స్పందించక పోవడం ఆయన అహంకారానికి నిదర్శమన్నారు.మంత్రి పొన్నం చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పంట పొలాల పరిశీలన



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 7 :** మెట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో దోమపోటుకి గురైన అద్భుత్ వరి రకం పొలాలను పొలాస శాస్త్రవేత్తలు రైతులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో కాటుక తెగులు మరియు కంకినల్లి వంటి రోగాలు వ్యాపించే అవకాశం ఉందని, కంకి నల్లి నివారణకు స్పైరోమేసిఫిన్ కె మీ లీటర్ మరియు కాటుక తెగులు నివారణకు ఒక మి.లీటర్ ప్రొపైకానాజోల్ ఒక లీటర్ నీటినీ కలిపి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఇందులో కీటక శాస్త్రవేత్తలు స్వాతి, మధుకర్ మండల వ్యవసాయ అధికారి దీపిక, ఏఈఓ నరేష్, రైతులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ ఛీఫ్ జస్టిస్ గవాయి పైన దాడి హేయమైన చర్య

**-సామాన్యులకు ఏ శిక్ష విధిస్తారో న్యాయవాది రాకేష్ కిషోర్‌కు అలాంటి శిక్షలే వేయాలి**
**-ఏజీపీ పసుల కృష్ణ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 07 :** సుప్రీం కోర్ట్ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పైన రాకేష్ కిషోర్ అనే న్యాయవాది దాడి జరపడం భారత న్యాయ వ్యవస్థ లో చీకటి దినంగా ఏజిపి పసుల కృష్ణ అభివర్ణించారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఏజీపీ కార్యాలయంలో మంగళవారంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏజిపి పసుల కృష్ణ మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం రాజ్యాంగ మూలాలను దెబ్బతీసేటట్టు న్యాయవాది రాకేష్ కిషోర్ వ్యవహార శైలిని ప్రతి భారత పౌరుడు ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. సెప్టెంబర్16న ఖజ్రోహో దేవాలయం లో విష్ణు విగ్రహం తల లేకుండా ధ్వంసమై మొండి విగ్రహం ఉండడం వలన అట్టి విగ్రహానికి తలను రిప్లేస్ చేయాలని రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగిందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి విచారణ నేపథ్యంలో ఆన్సెంట్ మార్నిమెంట్ అండ్ ఆర్కే లాజికల్ సైట్స్ అండ్ రిన్నోవేషన్ యాక్ట్ 1958 ప్రకారం భారత ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధీనంలో విష్ణు దేవాలయం ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధీనంలో ఉంటుంది.కాబట్టి ఆర్కే లాజికల్ సైన్స్ ప్రకారం సుప్రీంకోర్టు అది మా పరిధిలోకి రాదని సుప్రీంకోర్టు జడ్జి చెప్పడంతో సనాతన ధర్మం వర్ధిల్లాలి,,,అని నినాదాలు చేస్తూ రాకేష్ కిషోర్ అనే న్యాయవాది జడ్జిపై బుట్లు విసిరేసి దాడి చేసే ప్రయత్నం చేశారని అక్కడ వెంటనే అంగరక్షకులు దాడి జరగకుండా న్యాయమూర్తిని కాపాడినారని ఆయన చెప్పారు. అయినప్పటికీ న్యాయమూర్తి సున్నితంగా ప్రజ్ఞ మేధస్సును వినియోగించి భారత న్యాయ వ్యవస్థను కాపాడ్డానికి పరిపూర్ణంగా వ్యవహరించారన్నారు. ఇటువంటి హేయమైన చర్యను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలన్నారు భారతీయ న్యాయవ్యవస్థ ఎల్లకాలం ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా రాకేష్ కిషోర్ లాంటి న్యాయవాదిపై సీరియస్ యాక్షన్ తీసుకుని న్యాయ వ్యవస్థను కాపాడాలని కృష్ణ డిమాండ్ చేశారు.ఈ సంఘటనను మేధావులు తీవ్రంగా ఖండిస్తూ భారత న్యాయ వ్యవస్థకు సపోర్టుగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ జస్టిస్ గవాయి పైన న్యాయవాది రాకేష్ కిషోర్ దాడి సభ్య సమాజంలో సిగ్గుచేటు అన్నారు. సుప్రీంకోర్టులో ఒక అడ్వకేట్ అయి ఉండి ఈ పౌరులకు ఈ సమాజానికి ఏం నేర్పుతున్నారు ఏలాంటి బాటలు వేస్తున్నారో సమాజం ఆలోచించాలని ఆయన అన్నారు.దేవుళ్ళను మతాలను కులాలను న్యాయస్థానంలో ఉన్న జడ్జిలకు అంటగట్టడం దాడులు చేయటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.బార్ అసోసియేషన్ వారు రాకేష్ కిషోర్ అనే న్యాయవాదిని శాశ్వతంగా తొలగించాలని అలాంటి హాలు లోపల అడుగుపెట్టనివ్వవద్దని సామాన్యులకు ఏశిక్ష విధిస్తారు రాకేష్ కిషోర్‌కు కూడా అలాంటి శిక్షలే వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయిపై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై కటిన శిక్షలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండా డి రామ్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏలూరి రాజయ్య కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, బండారి బాల్రెడ్డి,మండే శ్రీనివాస్ యాదవ్ ఎడ్ల రాజ్కుమార్ సిరిపురం మహేందర్ అనిల్ నాయక్ చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో జరిగే జాతీయ న్యాయ విజ్ఞాన సదస్సుకు ఎంపిక

**-జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్**

**చురకలు ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 07 :**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (NALSA) ఆధ్వర్యంలో నవంబర్ 8,9వ తేదీలలో న్యూ ఢిల్లీలో నిర్వహించబడనున్న "న్యాయ సహాయ డెలివరీ మెకానిజాన్ని బలోపేతం చేయడం"అంశంపై జాతీయ సదస్సులో పాల్గొనుటకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి ఇద్దరు న్యాయవాదులు ఎంపిక కావడం జరిగిందని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ తెలిపారు.ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ప్యానల్ అడ్వకేట్స్ మరియు పారాలీగల్ వాలంటీర్ల నుంచి ఇద్దరు చొప్పున ప్రతినిధుల పేర్లు కోరడం జరిగిందని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.పి.నీరజ గారి సూచనతో మన జిల్లా నుంచి కూడా ప్రతి విభాగంలో ఇద్దరి పేర్లు మరియు



వారి పనితీరును పంపించడం జరిగిందని అందులో నుండి శ్రీమతి.ఈ.జ్యోతి, (అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్), శ్రీమతి.ఆర్.అరుణ (ప్యానెల్ అడ్వకేట్) ఎంపిక కావడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఎంపికైన న్యాయవాదులు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎస్వోటుజీఎం, రామ్మోహన్

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 7 :** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఎస్వోటుజీఎం ఎం.రామ్మోహన్ అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ-1, ఓసీ-2, ఏ.ఎల్.పి క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను ఎస్వోటుజీఎం ఎం. రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై



ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి,కంపెనీ స్థాయి,కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని,వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కే.వీ.ఎన్.రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగ అధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో జిపి యూనియన్ ఐదో మహాసభను జయప్రదం చేయాలి



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 07 :** హుజురాబాద్‌లో ఈ నెల 12 తేదీన జరిగే జిపి యూనియన్ జిల్లా ఐదో మహాసభను జయప్రదం చేయాలని వీనవంక మండల కేంద్రంలో కరపత్రం ఆవిష్కరించారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ..పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతున్నటువంటి, సందర్భంలో ఇప్పటికీ కొన్ని హక్కులు సాధించుకున్నప్పటికీ, ఇంకా కార్మికులకు ఉద్యోగ భద్రత కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికులకు నేరుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకువచ్చి, 60 నెంబర్ జీవో అమలు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల కార్యదర్శి, దాసారపు వెంకటేష్, కార్మికులు, దాసారపు రాజక్క, లక్ష్మి, మల్లయ్య శంకర్ శ్రీను, కొమురయ్య, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మోహన్ పటేల్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 7 :** మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధర్మారం మండలం బుచ్చయ్యపల్లి గ్రామానికి చెందిన ఇమ్మిడిశెట్టి మోహన్ పటేల్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తెలిపారు. హైదరాబాద్ లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యాలయం మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ అధ్యక్షతన పెద్దపల్లి జిల్లా స్థాయి మున్నూరు కాపు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈమేరకు మోహన్ పటేల్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. కాగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు మోహన్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఘనంగా వాల్మికి జయంతి వేడుకలు



**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 7 :** మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో వాల్మీకి మహర్షి ఆలయంలో సంఘ సభ్యులు వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం పలువురు వాల్మీకి ఆశయాలను, ఆయన చూపిన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మహిళ ఇంట్లో చొరబడ్డ వ్యక్తులపై కేసు నమోదు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబరు 07 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రాపెల్లి గీత వివాహిత ఇంట్లో చొరబడ్డ వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. తేదీ 07/10/2025 రోజున ఫిర్యాదు దారులు అయినటు వంటి రాపెల్లి గీత అను ఆమె బీడీలు చేసుకుంటూ జీవిస్తున్నారు. మా నాన్న అయిన చిన్న నరసయ్య బొంబాయిలో పద్మశాలి పనిచేస్తుండగా కంపెనీ వారు ఒక అపార్ట్మెంట్లో జీవనోపాధి కోసం ఫ్లాట్ ఇవ్వడం జరిగింది. తర్వాత మా నాన్న 2015లో చనిపోయాడు. అయితే మేము అట్టి ఫ్లాట్ ను నా భర్త ఇల్లరికం వచ్చినందున తన పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఫ్యామిలీ సర్టిఫికెట్ అవసరం ఉండగా దానిని పొందడం కోసం నా భర్త సిరిసిల్లాలోని పవర్ రూమ్ లో పనిచేస్తుండగా అక్కడే పని చేసే కుసుమ గణేష్,గాజుల మల్లేశం లకు తెలిపాడు.వారికి తెలిసిన మాసాల గణేష్ అనే అతడు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ చేసి ఇస్తానని అందుకోసం 30వేల రూపాయల ఖర్చు అవుతుందని నా భర్తతో చెప్పినారు.ఆ తర్వాత నా భర్త ఒకసారి మాసాల గణేష్ను కలిసి మాట్లాడగా దానికి అంగీకరించి తేదీ 17/09/ 2025 రోజున 4000 రూపాయలు.20/09/2025 రోజున 3000 రూపాయలు నా భర్త తన ఫోన్ పే నుండి మాసాల గణేష్ ఫోన్ కు ఫోన్ పేలో చెల్లించాడు.అప్పటినుండి ఇప్పటివరకు వారు ఎలాంటి సర్టిఫికెట్ తెచ్చి ఇవ్వలేదు ఈ మధ్యలో అప్పుడప్పుడు కుసుమ గణేష్ గాజుల మల్లేశం ఎల్లారెడ్డిపేటలోని మా ఇంటికి వచ్చి సర్టిఫికెట్ వస్తుందని మిగతా డబ్బులు ఇవ్వాలని నన్ను నా భర్తను మా ఇంటికి వచ్చి అడిగినారు మేము వారితో సర్టిఫికెట్ వచ్చిన తర్వాతనే డబ్బులు ఇస్తామని చెప్పగా వారు వెళ్ళిపోయారు.తేదీ 07/10/2025 రోజున ఉదయం 8:30 నిమిషాలకు నేను ఒంటరిగా మా ఇంటిలో ఉండగా కుసుమ గణేష్ గాజుల మల్లేషంలు కలిసి మా ఇంటికి అక్రమంగా ప్రవేశించి నాతో నా భర్త లేడు అని అడిగి ఫ్యామిలీ సర్టిఫికెట్ రేపు సిరిసిల్ల నుంచి వస్తుందని మిగతా డబ్బులు 23 వేల రూపాయలు ఇవ్వాలని భయభ్రాంతులకు గురి చేస్తూ అడుగగా వెంటనే నేను భయం వేసి మా ఇంటి వెనకాల ఉన్న కోనేటి ఆంజనేయులు ను పిలువగా వెంటనే నాగుల మల్లేశం తన కర్చీఫ్ తీసి నా నోటికి అడ్డంగా పెట్టగా కుసుమ గణేష్ నా గొంతు పట్టుకొని అరిస్తే చంపుతానని బెదిరించారు. ఇంతలో కోనేటి ఆంజనేయులు అతని తండ్రి కోనేటి ఎల్లయ్య కోనేటి జ్యోతి ముగ్గురు మా ఇంటిలోకి వచ్చి వారిని చూసి ఇద్దరు పారిపోతుండగా కోనేటి ఎల్లయ్య నాగుల మల్లేశంను అడ్డగించగా మా ఇంటి ముందు ఉన్న బండరాయిని తీసుకొని మల్లేశం కోనేటి ఎల్లయ్య తలపై కొట్టాడు అతనికి రక్త గాయం అయింది తర్వాత ఏలియన్ సిస్టం చికిత్స కోసం తీసుకెళ్లారు. కావున మాకు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి నా భర్త ఫోన్ పే ద్వారా 7000 తీసుకొని మాకు ఎలాంటి సర్టిఫికెట్ ఇవ్వకుండా మోసం చేసి మళ్లీ మా ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి నన్ను చంపుతానని బెదిరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జస్టిస్ గవాయ్పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 7 :** దేశ న్యాయ వ్యవస్థలో అత్యున్నత స్థానంలో ఉన్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై సనాతన ధర్మం ముసుగులో జరిగిన మనువాద దాడిని పెద్దపల్లి బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరికిళ్ల రాజనర్సయ్య తీవ్రంగా ఖండించారు. ఈ దాడి దేశ న్యాయ వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజని, భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత, లౌకిక ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగానే పార్టీ భావిస్తుందని అన్నారు. దేశంలో దళితులకు అత్యున్నత పదవులు దక్కుతున్నప్పటికీ, ఆధిపత్య కులాల నుండి అవమానాలు మాత్రం తప్పడం లేదన్నారు. దేశంలో వేల ఏళ్లుగా అవమానాలకు గురవుతున్న జాతులకు ఆత్మగౌరవం దక్కాలంటే రాజ్యాధికారం దక్కాలని ఆకాంక్షించారు. దాడికి యత్నించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## సైబర్ క్రైమ్పై ప్రజలకు అవగాహన

**-జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ**



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 07 :** వీణవంక మండల కేంద్రంలో సైబర్ క్రైమ్ పై ప్రజలకు జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాత్రి వేళలో ఫోన్ వచ్చిన సందర్భంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఓటీపి అడిగిన చెప్పవద్దని సూచించారు.చెప్పినచో డబ్బులు కట్టయిన వెంటనే 1930కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ కోరారు. బ్యాంకు సంబంధించిన సమాచారం ఎవరికి చెప్పవద్దని సూచించారు. రాత్రి వేళలో మహిళలు ప్రయాణికులకు ఆకతాయిలు ఇబ్బందుల గురి చేస్తే 100 డయల్ చేయాలని,మహిళా బ్లూ కోర్ట్ సిబ్బంది. వెంటనే స్పందిస్తారని సూచించారు.వీరి వెంట ఎస్సై ఆవుల తిరుపతి,బ్లూ కోర్ట్ ప్రణయ్,రఘుపతి రెడ్డి,ఉన్నారు.

# చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 7 :** పిల్లలకు చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలని అంగన్వాడి సూపర్వైజర్ స్వరూప రాణి తెలిపారు.జగిత్యాల పట్టణంలోని 42వార్డులో మంగళవారం పోషణ మాసోత్సవాన్ని నిర్వహించారు. స్థానికంగా లభించే ధాన్యాలు, చిరు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తదితర వాటితో ఆహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి మాట్లాడుతూ స్థానికంగా లభించే ధాన్యా లతో వివిధ రకాలైన వంటలు చేసు కోవడంపై అవగాహన కల్పించారు. ప్రతి రోజు ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు.పిల్లలకు ఇంట్లోనే ధాన్యాలతో ఆహార పదార్థాలు చేసి పెట్టాలని బయట చిప్స్ లాంటివి పిల్లలకు పెట్టవద్దన్నారు.ఈ సందర్భంగా తల్లులతో పోషకాహార ప్రతిజ్ఞ చేయిం చారు.అంగన్వాడి టీచర్లు రిజ్వానా బేగం,తిరుమల, శ్రీదేవి,గజాల,షాహీన్, సబియా,పిల్లలు, తల్లులు,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



**చురకలు ప్రతినిధి,కోరుట్ల,అక్టోబర్ 7 :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయ్ పైన సోమవారం జరిగిన దాడి ని తీవ్రంగా ఖండిస్తూ మంగళవారం కోరుట్ల కోర్టు న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్వొకేట్ బైరి విజయ్ కుమార్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి భారత న్యాయవ్యవస్థపైనే దాడిగా మేము భావిస్తున్నామన్నారు. ఇది భారత న్యాయ చరిత్రలో ఒక చీకటి రోజు. ఇలాంటి ఘటనలు ప్రజాస్వామ్య న్యాయవ్యవస్థకు మేలు చేయవన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, స్పోర్ట్స్ సెక్రటరీ ఫసియుద్దీన్,సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కడకుంట్ల సదశివ రాజు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఊరడి నరేందర్, రాసభక్తుల రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు మచ్చ వెంకట రమణ మూర్తి, బద్దీ నర్సయ్య, సంగ విజయ్, బూరుగు గణేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ను ఆశ్రయించిన వృద్ధురాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 7 :** జగిత్యాల పట్టణానికి చెందిన కట్లోరి అనసూయ (70) అనే వృద్ధురాలు అనారోగ్యంతో భాదపడుత తున్నా కొడుకులు,కోడళ్ళు పట్టించు కోవడం లేదని ఆల్ సీనియర్ సిటిజెన్స్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ను ఆశ్రయించింది. ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్కు ఫిర్యాదు చేయగా అనసూయ కొడుకులు,కోడళ్ల పై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు.అలాగే జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం కు చెందిన పోకల గంగమ్మ ఫిర్యాదు పై ఆమె నలుగురు కొడుకులకు సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో హరి అశోక్కుమార్ కౌన్సిలింగ్ చేయగా వారు గంగమ్మను పోషిస్తామని సమ్మతి ఒప్పంద పత్రం అసోసియేషన్కు అందజేసి వెంట తీసుకెళ్లారు. ఈ కౌన్సిలింగ్లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్లుల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఎలక్ట్రికల్ స్కూల్ బెల్ వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 07 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మాజీ వార్డు సభ్యులు మరాఠీ చామంతి రాజు తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా ఎలక్ట్రికల్ స్కూల్ బెల్ వితరణ చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా జనతా యూత్ సభ్యులు కొమ్ముటి ప్రవీణ్, రాగుల ల చరణ్, రాగుల హరిచందు, మునిగే సందీప్, మునిగే అభి, ఎంపీపీ ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ కే రమేష్,పి.ఆంజనేయులు తదితరులు పాల్గొని మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు స్కూల్ బెల్ వితరణ చేసిన మరాఠీ చామంతి రాజులను వారు అభినందించారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే యూనియన్ బలోపేతం

**-మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్**



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 7 :** జర్నలిస్టుల ఐక్యతతోనే యూనియన్ బలోపేతం అవుతుందని మెట్ పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే హెచ్ 143) అధ్యక్షులు లక్కం మల్లేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మెట్ పల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జర్నలిస్టుల ఐక్యతతో యూనియన్ బలోపేతం అవుతుందన్నారు. జర్నలిస్టుల హక్కులను సాధించుకునేందుకు టీయూ డబ్ల్యూజే హెచ్143 యూనియన్ ద్వారానే సాధ్యమన్నారు. అనంతరం ఆర్ టివి రిపోర్టర్‌గా నియమితులైన దూలూరి నరేష్‌కు యూనియన్ సభ్యత్వాన్ని సభ్యులతో కలిసి అందజేశారు ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కాటం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరుగంటి విజయకుమార్, జిల్లా కార్యదర్శులు స్మరన్ బాబు, రత్నాకర్, క్లబ్ ఉపాధ్యక్షులు బెజ్జారపు రఘు, బండారి శివకుమార్, ప్రధాన కార్యదర్శి పుల్ల శ్రీనివాస్ గౌడ్,కోశాధికారి దురిశెట్టి హరీష్,క్లబ్ గౌరవ సలహాదారు మ్యాదారపు మారుతి, బెజ్జారపు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల పునర్నిర్మాణానికి నిధులు మంజూరు

**-90 లక్షల రూపాయలతో రెండు దేవాలయాల అభివృద్ధి**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 07 :**
దేవాలయాలను అభివృద్ధి పరిచేందుకు 90 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో సుల్తానాబాద్ మండలం రాముని పల్లి శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునర్నిర్మాణం కోసం దేవాదాయ శాఖ ద్వారా సి జి ఎఫ్ నిధులు 50 లక్షల రూపాయలను మంజూరి కి కృషి చేసిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పెద్దపల్లి మండలం పెద్ద కాలువల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మానం కోసం 40 లక్షల రూపాయల నిధులు మంజూరు కి సహకరించినందుకు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న అతి పురాతన దేవాలయాలకు నిధులు అందించి వాటిని అత్యంత వైభవంగా తీర్చిదిద్ది దేవాలయానికి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా బాగు పరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# కృషి ఉంటే మహర్షులవుతారు : జి.ఎంలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 7 :** కృషి ఉంటే మహర్షుల వుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శమాని, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముందుగా మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నమస్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కృషి ఉంటే దొంగ కూడ సంస్కరించబడి మహర్షిగా మారుతారని, అందుకు మహర్షి వాల్మీకి జీవితమే ఉదాహరణ అన్నారు. ప్రతి సంవత్సరం ఆశ్వయుజ శుక్ల పౌర్ణమి నాడు మహర్షి వాల్మీకి జయంతి జరుపుకుంటామన్నారు. మహర్షి వాల్మీకి మొదట్లో ఒక దొంగ అని, తదుపరి నారద మహర్షి ద్వారా రామమంత్రాన్ని ఉపదేశంగా పొంది మహర్షిగా మారాడని, అన్నారు. సంస్కృతం భాషలో మూల రామాయణాన్ని 24 వెల శ్లోకాలు, ఏడు




ఖండాలుగా రచించారన్నారు. వారి జీవితం నుండి మనిషి ఎలా పరివర్తన చెందాలో నేర్చుకోవాలన్నారు. కృషి ఉంటే మహర్షులవుతారు అందుకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటుజిఎంలు ఎం. రామ్మోహన్, బండి సత్య నారాయణ,విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, బి.రాజేంద్రకుమార్,బి.సుదర్శనం, పి.రాజారెడ్డి,సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, జి.ఎం కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్కేటింగ్‌లో రాణించిన విద్యార్థులు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 7 :** పాలకుర్తి మండలం బసంత్ నగర్‌లోని ఇండియా మిషన్ పాఠశాలకు చెందిన 6 విద్యార్థులు... సెప్టెంబర్ నెలలో 14వ తేదీన.. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి స్కేటింగ్ పోటీలలో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు ,వెండి, పతకాలు సాధించి ఈనెల 8 నుంచి 12వ తేదీ వరకు హైదరాబాదు లో జరగబోయే తెలంగాణ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కోచ్ ఎం కృష్ణమూర్తి గౌడ్ తెలిపినారు. పాఠశాల ప్రిన్సిపాల్ మహేంద్ర ప్రేమానందం అల్ట్రాటెక్ సిమెంట్ యజమాన్యం... తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యా యులు వీరిని వర్షిత్ యాదవ్.విశ్వ విరాట్..3) ఎం.శ్రీత్విక్..సిరి.సాయి శ్రీద్య పి మధురమశెట్టి ఘనంగా సన్మానించారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాల్సిందే..!

**- బీసీ రిజర్వేషన్ అడ్డుకునే కుట్రను వ్యతిరేఖిస్తూ..**
**- కమాన్ పూర్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, అక్టోబర్ 7 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందేనని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము డిమాండ్ చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ అధినేత అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బీసీలకు రిజర్వేషన్ అవకాశం కల్పించడం వల్ల రాజ్యాధికారంలో బీసీలకు అవకాశం కలిగిందన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పరిపాలన కాలంలో బీసీలకు రాజ్యాధికారం అందని ద్రాక్ష గానే ఉండేదని, అగ్రవర్ణాల ఆధిపత్యం లోనే రాజ్యాధికారం ఉండేదన్నారు. జనాభా దామాషా పద్ధతి ప్రకారం గా ఎవరు ఎంతో వారికి అంత వాటా కేటాయించడం న్యాయమైన పద్ధతిని వెల్లడించారు. ఎట్టకేలకు అధికారం కోసమో ఏమో కానీ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందన్నారు. మాయ మాటలతో.. మడమ తిప్పితే.. బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురికాక తప్పదని హెచ్చరించారు. మంథని నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. బీసీ నాయకులు జంగపల్లి అజయ్, మల్లారం అరుణ్ కుమార్, కాస రవి, గసిగంటి అజయ్, అనవేన సదయ్య, ఆసం శ్రీనివాస్, రానవేణ రమేష్, కందుల నర్సింగం, మానక ఓదెలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎమ్మెల్యేతో భేటీ అయిన మంత్రులు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 7 :** పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు నివాసంలో మంత్రులు జూపల్లి కృష్ణరావు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం భేటీ అయ్యారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంలో పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు నివాసానికి రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక & పురావస్తు శాఖామాత్యులు జూపల్లి కృష్ణారావు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మాత్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరుకున్నారు. మంత్రులకు ఎమ్మెల్యే విజయరమణ రావు ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల గురించి మరియు స్థానిక సంస్థల ఎన్నికల పై పలు అంశాలపై మంత్రులతో ఎమ్మెల్యే విజయరమణ రావు చర్చించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ ఖర్చు నేను చూసుకుంటా,,,ధైర్యంగా ఉండు,,,,

**-ఆటో కార్మికున్ని ఓదార్చి ధైర్యం చెప్పిన మాజీమంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 07 :** వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన నాంపల్లి సతీష్ అటో కార్మికుడు ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇటీవల గడ్డి మందు సేవించి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని అశ్విని హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న కేటీఆర్ సతీష్‌ను పరామర్శించారు.అప్పులు లేనోడు కష్టాలు లేనోడు ఈ భూమి మీద ఎవరు లేరని నాకు కూడా కష్టాలు ఉన్నాయని నీ లెక్క లక్షలాదిమంది ఆటో కార్మికులు ఉన్నారని కష్టాలు అప్పులు ఉన్నోళ్లంతా తాగి చచ్చిపోతారా నీది పద్ధతేనా పుసుక్కునా చచ్చిపోతే నీ తల్లితండ్రులు, నీ బార్యా పిల్లలు ఏం కావాలే అని సతీష్ ను ప్రశ్నించారు.డాక్టర్ సాబ్ మంచోడు కాబట్టి నిన్ను బ్రతికించిండు,,, ధైర్యంగా ఉండు హాస్పిటల్ ట్రీట్మెంట్ ఖర్చు అంతా నేనే చూసుకుంటా అంటూ ఈ సందర్భంగా కొంత ఆర్థిక సహాయాన్ని సతీష్‌కు అందజేశారు.అక్కడ అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి సత్యనారాయణ స్వామి డైరెక్టర్ డాక్టర్ అభినయ్ ,వైద్య బృందం సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు కొండూరు రవీందర్రావు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అందే సుభాష్,కొండ ఆంజనేయులు గౌడ్ కోమిరిశెట్టి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## డైనింగ్ హాల్ నిర్మించాలని

# అర్జీ వన్ జిఎంకి వినతి పత్రం అందజేత

**-సానుకూలంగా స్పందించిన జి ఎం లలిత్ కుమార్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 07 :** రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన సుందిల్ల గ్రామంలో పేరు ప్రసిద్ధిగాంచిన లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ పరిసర ప్రాంతంలో గ్రామస్థుల సౌకర్యార్థం డైనింగ్ హాల్ లేక గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలాగే గ్రామంలో బక్క చెరువులో ఫిల్టర్ నీటిని నింపాలని దాని ద్వారా రైతుల పంటలు బాగుంటాయని తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు ఆధ్వర్యంలో మంథని ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుని హైద్రాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి సమస్య వివరించి పరిష్కారం చూపాలని కోరగా వెంటనే సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు రామగుండం అర్జీ వన్ జి ఎంకి ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగింది.మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం సుందిల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు అర్జీ వన్ జి ఎం కలవడం జరిగింది.సానుకూలంగా స్పందించి త్వరిత గతిన సాగు నీరు సమస్య పరిష్కరిస్తామని,డైనింగ్ హాల్ ని గ్రామస్థుల సౌకర్యార్థం నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మస్కుల నరేందర్ రెడ్డి,మాజి ఉప సర్పంచ్ లింగయ్య, సీనియర్ నాయకులు గర్రేపల్లి ప్రవీణ్ గౌడ్,కోరకొప్పుల సత్యం గౌడ్,వేముల రాజమౌళి, చొప్పరి రమేష్,గిరుగుల నారాయణ,రమేష్ తదితరులు ఉన్నారు.



# కూచిపూడి నృత్యకారిణి పంజాల హాసినికి వింద్రాణి అవార్డు

**-అక్టోబర్ 19 న చెన్నైలో అవార్డు అందుకోనున్న హాసిని**

**-జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన హాసిని**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 7 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన కూచిపూడి, నృత్య కళాకారిణి కుమారి పంజాల హాసిని చెన్నైలో ప్రముఖ లాస్య సంస్థ నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ నృత్య పోటీలకు హాజరై తన ప్రదర్శనతో అందరిని మెప్పించి వింద్రాణి అవార్డుకు ఎంపికైంది. ఈ పోటీలకు దేశం నలుమూలల నుండి కళాకారిణులు హాజరై ప్రదర్శనలు ఇచ్చారు. ఇందులో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినవారికి అక్టోబర్ 19 న వింద్రాణి అకార్డును చెన్నైలో ప్రదానం చేయనున్నారు. వరంగల్ నగరానికి చెందిన ఎన్ సి ఎన్ కళాక్షేత్రం నాట్య గురువు కొంతం వెంకటేశ్వర్లు వద్ద హాసిని శిక్షణ తీసుకుంటోంది. వింద్రాణి అవార్డు అందుకోనున్న పంజాల హాసినిని తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు, అభినందించారు.

# మహేష్ గౌడ్‌ను సన్మానించిన సిఐ రాజు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 7 :** సీతంపల్లి గ్రామానికి చెందిన గంట మహేష్ గౌడ్ టిజిపిఎస్సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో 143 ర్యాంక్ సాధించి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ గా సెలెక్ట్ అయిన సందర్భంగా మంగళవారం రాజు సన్మానించారు. ప్రస్తుతం సూపరింటెండింగ్ ఇంజినీర్ పెద్దపల్లి లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా గ్రూప్ 3 ఫలితాల్లో 21 ర్యాంకు సాధించాడు..ప్రజా సేవే ధ్యేయంగా పనిచేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా అని తెలిపారు. ప్రిపరేషన్ సమయంలో మార్గదర్శి గా ఉన్న మహావాది సతీష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

# గొప్ప ఆధ్యాత్మిక వేత్త దత్తయ్యగారు



**-మాజీ ఎంపీ కెప్టెన్ వి లక్ష్మీకాంతరావు**

**-దత్తయ్యగారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ కెప్టెన్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్, అక్టోబర్ 7 :** హుజురాబాద్ పట్టణంలో ఇటీవల శివైక్యం చెందిన ప్రముఖ వేదపండితులు, పురోహితులు బ్రహ్మశ్రీ అవధానుల దత్తాత్రేయ శర్మ గారు (దత్తయ్య గారు) గొప్ప ఆధ్యాతికవేత్త అని, అయన ఈ ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మికతను, దైవత్వాన్ని, భక్తి భావాన్ని, సేవాతత్పరతను పెంచారని, జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నారని మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు అన్నారు. దత్తయ్యగారి కుటుంబాన్ని మాజీ రాజ్యసభ సభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మీకాంతరావుతో పాటు మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాల రావు,వావిలాల ఖాదీ బోర్డు డైరెక్టర్ కటంగూరి రాంచంద్రా రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తుమ్మల శ్రీరామ్ రెడ్డి పరామర్శించారు. దత్తయ్య గారి కుమారునితో పాటు కుమార్తెలు, కుటుంబసభ్యులు, బంధువులను పరామర్శించారు. ఈ సందర్భంగా కెప్టెన్ మాట్లాడుతూ.. దత్తయ్య గారితో తమ కుటుంబానికి ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. అయన రానిదే తాము ఏ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేవారం కాదన్నారు. తమ ఇంట్లో కార్యక్రమాలతో పాటు సింగాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అయన ఆధ్వర్యంలోనే బ్రహ్మోత్సవాలు నిర్వహించేవారమని గుర్తు చేసుకున్నారు. దత్తయ్యగారు అంటే హుజురాబాద్ ప్రాంత ప్రజలకు ఎంతో అభిమానం, గౌరవం, సెంటిమెంట్ అని అన్నారు. అయన వేదస్వరం గొప్పదని, అయన వేదపఠనం గొప్ప అనుభూతిని కలిగించేదని అన్నారు. దత్తయ్యగారు ఇక లేరన్న వార్త నమ్మలేకుండా ఉందన్నారు. ఆయన హుజురాబాద్ ప్రజల, వ్యాపారుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని, అయన ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉంటాయని, అయన వేదపఠనం ఇప్పటికి వింటున్న ఆలాపన కలుగుతోందని అన్నారు.

## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న

# రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 7 :** తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ పేద ప్రజలకు అండగా నిలుస్తూ ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటున్నారు. మంగళవారం మంథని మండలంలోని ధర్మారం(గద్దలపల్లి) గ్రామానికి చెందిన తొంబురావు సుష్మ అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ.. సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం బాధితురాలికి 2లక్షల50 వేల సీఎం రిలీఫ్ చెక్కు మంజూరు చేయించి బాధితురాలి కుటుంబ సభ్యులకి అందజేశారు. ఆపద వేళలో స్పందించి ఆదుకున్నందుకు మంత్రి శ్రీధర్ బాబుకు బాధ్యత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.